నేటి దినపత్రిక

సూర్య

ఎన్టీఆర్ - కృష్ణా

బుధవారం 29 నవంబర్ 2023 పేజీలు 8

## ప్రతి ఇంట సంతోషం

### ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



**నందిగామ, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అనాసాగరం 20 వ వార్డులో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా మంగళవారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98% 2



## పేట వైసీపీలో..

# అసమ్మతి సెగలు

- భానుకు తలనొప్పిగా మారిన రాజీనామాల బుజ్జగింపులు
- పెత్తందారుల కబంధహస్తాలలో నలిగిపోతున్న దళిత ప్రజాప్రతినిధులు

**విజయవాడ బ్యూరో, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గంలో పెత్తందారుల కబంధహస్తాలలో నలిగిపోతున్న దళిత ప్రజాప్రతినిధులు. వారి గోడును అధిష్టానం దగ్గరకు తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోవడంతో రాజీనామాల బాట పడుతున్న వైనం రోజురోజుకీ పేట నియోజకవర్గంలో పెరిగిపోతుంది. మక్కపేటలో దళిత సర్పంచ్, ఎంపీటీసీ, పెనుగంచిప్రోలు గ్రామ పార్టీ అధ్యక్షుడు, జగ్గయ్యపేట పట్టణ అధ్యక్ష, మాజీ మున్సిపల్ చైర్మన్, భీమవరంలో దళిత సర్పంచ్ కమ్మంపాడు చిన్న మోదుగుపల్లి గుమ్మడిదూరు, వేదాద్రిలో సోషల్ మీడియా కన్వీనర్, ఇలా మరికొన్ని గ్రామాలలో సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ పార్టీ అధ్యక్ష పదవులకు రాజీనామాలు ప్రకటించడం తర్వాత అధిష్టానం కలుగచేసుకోవటంతో వారి రాజీనామాలు వెనుక తీసుకోవడం విషయం విధితమే. వారి రాజీనామాల వెనుక ఉదయభాను తీరు గ్రామంలో పెత్తందారుల వైఖరి నచ్చకపోవడంతో వారు రాజీనామాలు చేసినట్లు తెలుస్తోంది. గత ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ, బీసీ మిగతా 2లో

## అవేరా విద్యుత్ వాహనాల పరిశ్రమ విస్తరణకు

# సీఎం శంకుస్థాపన



- జిల్లాలో రూ.100 కోట్లతో విద్యుత్ వాహనాల పరిశ్రమ ఏర్పాటు అభినందనీయం
- 25 వేల నుంచి లక్షకు పెరగనున్న అవేరా వార్షిక ఉత్పత్తి..
- 2 వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించనున్న అవేరా సంస్థ
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

వివరాలు 2లో...



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** అవేరా సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ సమీపంలోని నున్న గ్రామం వద్ద రూ. 100 కోట్లతో విద్యుత్ వాహనాల పరిశ్రమ ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయడం అభినందనీయమని.. ప్రస్తుతం అవేరా సంస్థ చేస్తున్న వార్షిక స్కూటర్ల ఉత్పత్తి 25 వేల నుంచి లక్షకు పెరగనుందని.. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండువేల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. అవేరా ఏఐ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 100 కోట్లతో ఏర్పాటుచేయనున్న విద్యుత్ స్కూటర్ల తయారీ పరిశ్రమకు మిగతా 2లో...



# నూరు శాతం

## రిజిస్ట్రేషన్ జరగాలి

**డిసెంబర్ 15 నుండి 2024 ఫిబ్రవరి 3 వరకు ఆడుదాం ఆంధ్రా క్రీడలు..**

**అధికారులు సమన్వయంతో క్రీడాపోటీలను విజయవంతం చేయండి..**

**జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

వివరాలు 2లో..

(మొదటిపేజీ తరువాయి)



## ప్రతి ఇంట సంతోషం

అమలు చేసి, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ కార్యక్రమాల అమలుతో ప్రజల ముంగిట్లోనే ప్రజా రంజక పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల ఇళ్ల పట్టాలు మంజూరు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిన వైయస్ జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, జగనన్న విద్యా కానుక కిట్లు, గోరుముద్ద, వసతి దీవెన, నాడు- నేడు వంటి కార్యక్రమాలు ప్రభుత్వ విద్య బలోపేతానికి ఎంతో దోహదపడ్డాయని వివరించారు. 108, వైయస్సార్ ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్ విధానం వంటి కార్యక్రమాలు పేదలకు నాణ్యమైన వైద్యాన్ని దరిచేర్చిందని చెప్పారు. విద్య, వైద్య రంగాల్లో ప్రపంచంలోనే గొప్ప కార్యక్రమాలు మన ప్రభుత్వంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

### పేట వైసీపీలో అసమ్మతి సెగలు

ఓటర్లు ఐకమత్యంగా పెత్తందారుల నుండి విముక్తి పొందేందుకు నియోజకవర్గంలో సామినేని ఉదయభాను కు విజయం అందించడం జరిగింది. కానీ పార్టీ గెలిచిన నాటి నుండి ఆయన ఓటమికి ప్రయత్నించిన వారు అధికారాన్ని చలాయించటం పట్ల దిగువ స్థాయి ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తపరుస్తున్నారు. ఉదయభాను ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలతో మోసం చేశారని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాక వారి ఆర్థిక స్తోమతకు మించి ఎన్నికల్లో ఖర్చు పెట్టి గెలిచినప్పటికీ వారికి సరైన గుర్తింపు, ఆర్థిక భరోసా లేకపోవడంతో రాజీనామాల బాట పడక తప్పడం లేదు. దీనితో ఉదయభానుకు కింది స్థాయి నాయకులను సమన్వయం పరిచి బొజ్జగించడంలో తలనొప్పిగా మారింది. కానీ రాజీనామాలను విరమించుకున్నప్పటికీ వారు పార్టీకి కట్టుబడి ఉంటారనేది నమ్మకంలేదు. ఉదయభాను గెలుపు కోసం కష్టపడిన వారిని సైతం సొంత ప్రయోజనాల కోసం కేసులు పెట్టి, బెదిరింపులకు పాల్పడ్డాడు అనే విషయం తెలుస్తుంది. ఈ విధంగా ఉదయభాను ఎన్నికల ముందు గెలుపు తర్వాత తన వైఖరిలో మార్పును చూసిన సొంత పార్టీ వారే ప్రతిపక్షానికి టచ్ లో ఉంటూ తన ఓటమి కోసం ఎదురుచూస్తున్నారని నియోజకవర్గంలో హార్ట్ టాపిక్ గా మారుతుంది. అంతేగాక నియోజకవర్గం అభివృద్ధి కంటే వారి కుటుంబ సభ్యులు చేసిన అవినీతే ఎక్కువగా ఉందని ప్రతిపక్షాల విమర్శలు నియోజకవర్గ ప్రజల గుండెల్లో బాగా నాటుకుంది. ఈ విధంగా జిల్లాలో నిర్వహించే అన్ని సర్వేలలో జగ్గయ్యపేట నియోజకవర్గంలో భానుకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి.

### పూలే 133వ వర్ధంతి కార్యక్రమంలో నివాళులర్పించిన వెనిగండ్ల



**నందివాడ మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాన్ని గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సమాజంలో కుల వివక్షతను రూపు మాపేందుకు కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని నాయకులు కొనియాడారు. జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తా చంటి,బొంబాయి శ్రీను, మోజేషు, మిక్కిలినేని రమేష్, బీసీ సంఘాల నాయకుడు దేవరపల్లి కోటి, సూరగాని సూరిబాబు, కఠారి రాంబాబు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నూరు శాతం రిజిస్ట్రేషన్ జరగాలి



**డిసెంబర్ 15 నుండి 2024 ఫిబ్రవరి 3 వరకు ఆడుదాం ఆంధ్రా క్రీడలు**

**అధికారులు సమన్వయంతో క్రీడాపోటీలను విజయవంతం చేయండి**

**జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు**

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆడుదాం ఆథ్రా క్రీడా కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ నూరు శాతం జరిపి ప్రతీ క్రీడాకారుడు ప్రాతినిధ్యం వహించేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి జిల్లాలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నేటి నుండి ప్రారంభమైన నేపథ్యంలో ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ డిల్లీరావు మంగళవారం క్యాంప్ కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థతో కలిపి జిల్లాలోని 20 మండలాలలో ఆడుదాం ఆథ్రా కార్యక్రమానికి క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనదన్నారు. ఇప్పటికే వెయ్యికిపైగా క్రీడాకారులు గ్రామ వార్డు సచివాలయాలలో పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. సచివాలయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించే ఈ క్రీడలలో ప్రతీ క్రీడాకారుడు ప్రాతినిధ్యం వహించేలా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని 605 సచివాలయాల పరిధిలో 245 క్రీడా మైదానాల్లో క్రికెట్, వాలీబీల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ వంటి ప్రముఖ క్రీడలతో పాటు స్థానిక ప్రాధాన్య క్రీడలకు సంబంధించిన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించేందుకు క్రీడాకారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ప్రతి సచివాలయం నుండి కనీసం రెండు టీమ్‌లు తప్పనిసరిగా పోటీలో పాల్గొనేలా చూడాలన్నారు. క్రీడాకారులు 1902 నంబర్‌కు కాల్‌చేసి లేదా తమ సమీపంలోని సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం పై అవగాహన కల్పించాలన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలకు సంబంధించి నియోజకవర్గ స్థాయిలో రూ. 35 వేలు ప్రథమ బహుమతి, రూ. 15 వేలు ద్వితీయ బహుమతి, రూ. 5 వేలు తృతీయ బహుమతిని.. జిల్లాస్థాయిలో రూ. 60 వేలు ప్రథమ, రూ. 30 వేలు ద్వితీయ, రూ. 10 వేలు తృతీయ బహుమతిగానూ రాష్ట్రస్థాయిలో రూ. 5 లక్షలు ప్రథమ, రూ. 3 లక్షలు ద్వితీయ, రూ. 2 లక్షలు తృతీయ బహుమతులుగా క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను అందజేసే సమాచారాన్ని ప్రతి ఒక్కరికి తెలపాలన్నారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులకు అవసరమైన క్రీడా పరికరాలను ఇప్పటికే క్రీడాధికారులకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థకు ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగింద ్న్నారు. జిల్లాలో క్రీడాపోటీలను విజయవంతం చేసి జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అన్నారు.

మండలాల వారిగా ఎంపిడివోలతో రిజిస్ట్రేషన్ పై సమీక్షిస్తూ వెనుకబడిన మండలాలో మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్, నోడల్ ఆఫీసర్ డా. పి. సంపత్ కుమార్, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి కొడాలి అనురాధ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, క్రీడాప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ అజీజ్, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, ఉన్నారు.

# అవేరా విద్యుత్ వాహనాల పరిశ్రమ విస్తరణకు సీఎం శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కార్యక్రమాన్ని సంబంధింత అధికారులు, అవేరా సంస్థ ప్రతినిధులతో కలిపి ప్రత్యక్షంగా వీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లాలోని విజయవాడ సమీపంలో రూ. 100 కోటకుపైగా పెట్టుబడులు పెట్టి విద్యుత్ స్కూటర్లు తయారీ పరిశ్రమను నెలకొల్పేందుకు అవేరా సంస్థ ముందుకు రావడం నిరుద్యోగులకు వరమని పేర్కొన్నారు. విద్యుత్ స్కూటర్ల పరిశ్రమకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసి.. యాజమాన్యానికి సంపూర్ణ సహాయసహకారాలు అందించడం అభినందనీయమన్నారు. వాహనాల వినియోగం నానాటికీ పెరిగిపోతున్న పరిస్థితుల్లో ట్రాఫిక్ రద్దీవల్ల వాతావరణ కాలుష్యాన్ని చవిచూస్తున్నామన్నారు. దీన్ని నివారించి భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాల్సిన అవసరముందన్నారు. విద్యుత్ వాహనాల వినియోగం వల్ల కాలుష్యాన్ని సాధ్యమైనంతవరకు నివారించగలుగుతామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూర్చే విద్యుత్ వాహనాలను తయారుచేసి.. మార్కెట్లోకి తీసుకురావాలన్న ఆలోచన చేసి న అవేరా సంస్థను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సులభ వాయిదాలపై వాహనాల కొనుగోలుకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యుత్ వాహనాల వినియోగంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించి.. వాహనాలను కొనుగోలు చేయడం ద్వారా కాలుష్యాన్ని నివారించాలనేదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. మామూలు ద్విచక్ర వాహనాలకు 100 రూపాయల ఖర్చు చేసి ఒక లీటర్ పెట్రోల్‌తో కేవలం 40 కిలో మీటర్లు మాత్రమే ప్రయాణించగలుగుతామని.. అదే 25 రూపాయల ఖర్చుతో విద్యుత్ వాహనాలను రీచార్జ్ చేసుకుని 100 కిలో మీటర్లు ప్రయాణించే అవకాశం



ఉంటుందన్నారు. ఇంధన ఖర్చులు భారంగా మారిన నేటి కాలంలో దిగువ మధ్య తరగతి వర్గాల వారికి ఉపయోగపడేలా రీఛార్జింగ్ సదుపాయాలతో రూపొందించిన విద్యుత్ ద్విచక్ర వాహనాలు వినియోగించవలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2030 నాటికి పెట్రోల్ వాహన వినియోగాన్ని తగ్గించి విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచాలని లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. విద్యుత్ వినియోగం వల్ల లక్షల టన్నుల బొగ్గుపులుసు వాయువు వాతావరణంలో కలిసి, పర్యావరణం దెబ్బతింటోందన్నారు. విద్యుత్ వాడకాల వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణ జరగడమే కాకుండా, రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, తద్వారా విదేశీ మారకద్రవ్యం కూడా ఎంతో ఆదా అవుతుందన్నారు. అవేరా సంస్థ ఏర్పాటుచేసిన పరిశ్రమ ద్వారా రాబోయే రోజుల్లో రెండువేలమందికి పైగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే కార్యక్రమం శుభపరిణామమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సంస్థ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెడ్‌క్యాప్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.బుచ్చిరాజు, విజయవాడ రూరల్ మండలం వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ వై.నాగిరెడ్డి, అవేరా సంస్థ ప్రతినిధులు ఎ.సత్య, ఎ.కృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# 62వ డివిజన్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** 62వ డివిజన్ ఏ వి ఎస్ రోడ్డు సాయిబాబా గుడి వద్ద నుండి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాదయాత్రగా ప్రతి ఇంటికి తిరుగుతూ, కరపత్రాల ద్వారా వివరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరావు, సెంట్రల్ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోండా ఉమ మాట్లాడుతూ గత తెలుగుదేశం పార్టీ ఈ సెంట్రల్ నియోజకవర్గంలో తాను అధికారంలో ఉండగా జరిగిన అభివృద్ధే తప్ప, ఈ వైసిపి పాలనలో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదని, చంద్రబాబు అనుభవమున్న వ్యక్తి,పవన్ కళ్యాణ్ నిబద్దత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుందని,జనసేన, తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సంపద పెంచడం అభివృద్ధి చేయడం తెలుసని, సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి, పేదల్ని ధనికులుగా చేయగల సత్తా, ఒక్క నారా చంద్రబాబుకు మాత్రమే ఉందని, ప్రజాభిప్రాయం కూడా అదే నని, నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయని, జాబ్ క్యాలండర్ అని చెప్పి, యువతను మోసం చేశారని, వారంలో సీపీఎస్ రద్దని, జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు అదీ లేక నిరుద్యోగులను మోసం చేసిం ది జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. చంద్రబాబు నాయుడుకి నిజమైన కార్యకర్తలుగా ఈ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని పాల ద్రోలడం, సెంట్రల్ నియోజకవర్గం నుంచి బోండా ఉమామహేశ్వరావుకి మెజారిటీ తీసుకొని రావడమే మా ధ్యేయమని ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్యూట్ ల్యుకేమియాతో బాధపడుతున్న 2 ఏళ్ల పాపను రక్షించిన ఏఓఐ



విజయవాడ, నవంబర్ 28, మేజర్ న్యూస్ : విజయవాడలోని కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ) అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియాతో బాధపడుతున్న 2 సంవత్సరాల బాబును రక్షించింది. శిశువుకు తరచుగా జ్వరం వస్తుండటం, శ్వాస ఆడక పోవడం వంటి సమస్యలతో హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. ప్రాథమిక పరీక్షల్లో తెల్లరక్తకణాల సంఖ్య చాలా ఎక్కువగా ఉండటం, తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్, రక్తహీనత వంటి సమస్యలు ఆందోళనకు దారితీశాయి. ఎముక మజ్జ( బోన్ మారో) అధ్యయనాలతో సహా తదుపరి రోగనిర్ధారణ పరీక్షలు, అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా యొక్క అధిక-ప్రమాద స్థాయిని నిర్ధారించాయి, ఇది పిల్లలను ప్రభావితం చేసే రక్త క్యాన్సర్ యొక్క ఒక రూపం. మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సాయి కృష్ణ కొల్లూరు యొక్క మార్గదర్శకత్వంలో, శిశువును వెంటనే ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చేర్చారు, వెంటనే ప్రభావవంతమైన చికిత్సను ప్రారంభించారు. మూడు నెలల పాటు శిశువు, ఇంటెన్సివ్ కెమోథెరపీలో ఉంది, ఏఓఐ విజయవాడలోని నిష్ణాతులతో కూడిన ప్రత్యేకమైన వైద్య బృందంచే ఇది నిర్వహించబడింది. అయినప్పటికీ, చికిత్స మార్గదర్శకాలతో ముడిపడి ఉన్న దుష్ప్రభావాలు, సమస్యలను నిర్వహించడానికి, తగ్గించడానికి నిశితంగా ఈ చిన్నారిని పర్యవేక్షణలో ఉంచటం జరిగింది. ఆశ్చర్యకరమైన రీతిలో, కేవలం ఒక నెల పూర్తి చికిత్స తో, వ్యాధి నియంత్రణలోకి వచ్చింది, ప్రస్తుతం చిన్నారి చికిత్స విజయవంతంగా పూర్తి అయింది. ఏఓఐ కానూరులోని మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సాయి కృష్ణ కొల్లూరు మాట్లాడుతూ, "అక్యూట్ లింఫోబ్లాస్టిక్ లుకేమియా, ముఖ్యంగా చిన్న పిల్లలలో ఎక్కువగా కనిపిస్తుంది. అనుకూలమైన ఫలితాల కోసం ముందుగా గుర్తించి, చికిత్స చేయటం అవసరం. ఈ 2 ఏళ్ల చిన్నారిలో వ్యాధిని నియంత్రించడానికి, పూర్తిగా నయం చేయటానికి చేసిన ప్రయాణం సవాలుగా ఉండటం మాత్రమే కాదు, మనసును హత్తుకునే రీతిలోనూ ఉంది. ఈ చిన్నారి యొక్క అద్భుతమైన పురోగతి ఇంటెన్సివ్ కెమోథెరపీ యొక్క శక్తికి నిదర్శనం, అతని ఆరోగ్య పరంగా సాధించిన పురోగతికి మేము చాలా సంతోషిస్తున్నాము" అని అన్నారు. రీజనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఏఓఐ విజయవాడ, మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, "అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ వద్ద మేము, కమ్యూనిటీకి ప్రపంచ స్థాయి క్యాన్సర్ సంరక్షణను అందించాలనే మా లక్ష్యం పట్ల మేము ఎంతో గర్విస్తున్నాము. ఈ 2 సంవత్సరాల చిన్నారి ఈ విజయ గాథ మా వైద్య నిపుణుల నైపుణ్యం, అంకితభావానికి, మేము అందించే అత్యాధునిక సౌకర్యాలకు ఒక స్ఫూర్తిదాయకమైన నిదర్శనం. ఈ చిన్నారి విజయవంతంగా తన చికిత్సను పూర్తి చేసుకోవటం మాకు చాలా ఆనందంగా వుంది, అతనితో పాటుగా అతని కుటుంబానికి ఉజ్వల భవిష్యత్తు లభించాలని కోరుకుంటున్నాము. ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించడానికి, దాని రోగుల జీవితాలపై శాశ్వత ప్రభావాన్ని చూపడానికి ఏఓఐ అంకితం చేయబడింది" అని అన్నారు. విజయవాడ - కానూరులోని నాగార్జున క్యాన్సర్ సెంటర్‌లో ఉన్న అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ) ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తమ క్యాన్సర్ ఆసుపత్రులలో ఒకటి, ఈ ప్రాంతంలో విస్తృతమైన క్యాన్సర్ చికిత్స సేవలను అందిస్తోంది. ఇంటర్నేషనల్ ట్యూమర్ బోర్డ్ యొక్క ఎలైట్ గ్లోబల్ నెట్‌వర్క్‌లో గర్వించదగిన సభ్యునిగా, విజయవాడ - కానూరులోని ఏఓఐ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్య నిపుణులతో కలిసి పనిచేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యంత అధునాతన, సమాచార యుక్త చికిత్స అవకాశాలు రోగులకు అందేలా చూస్తుంది. ఏఓఐ విజయవాడ - కానూరు అంకితమైన సేవల శ్రేణిలో ప్రత్యేకత కలిగి ఉంది, ఇది ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తమ ఆసుపత్రిగా నిలవటం లో తోడ్పడింది. శ్రేష్ఠతకు కట్టుబడిన ఏఓఐ, క్లినికల్ నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికత, కారుణ్య సంరక్షణను మిళితం చేసి ఈ ప్రాంతంలో అత్యున్నత స్థాయి క్యాన్సర్ చికిత్సను అందిస్తుంది.

# పీజీఐ ప్లాటినమ్ లవ్ బ్యాండ్లతో ప్రేమ పదిలం



విజయవాడ, నవంబర్ 28, మేజర్ న్యూస్ : వివాహం అనేది జీవితంలో మరుపురాని ఘట్టం. వివాహ బంధంతో ఒక్కటయ్యేందుకు యువతీ యువకులు ఉవ్విళ్లూరుతుంటారు. ఈ అద్భుతమైన క్షణాలను అపురూపంగా మలుచుకునేందుకు 'పీజీఐ' ప్లాటినం లవ్ బ్యాండ్లు సిద్ధంగా ఉన్నాయి. ఈ శీతాకాలం వివాహాల కోసం ప్రత్యేక సేకరణ కలదు. ఈ అద్భుతమైన ప్లాటినమ్ బ్యాండ్లతో ఒకరికి ఒకరు సపోర్ట్ గా ఉండవచ్చు. జ్ఞాపకాలను పదిలపర్చుకోవచ్చు. అరుదైన ప్రేమను ప్లాటినమ్ తో మరింత బలపర్చుకోవచ్చు. నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం రెండు బిలియన్ సంవత్సరాల క్రితం ఉల్క క్రాష్ ద్వారా భూమిపైకి వచ్చింది. ఈ విలువైన లోహం ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రదేశాలలో మాత్రమే ఉంది. ఇది బంగారం కంటే 30 రెట్లు అధికం. ఇది అద్భుత సమయాలలో మరింత ఆకర్షణ పెంచుతుంది. కపుల్స్ ప్రేమ తాలుకా బలానికి ప్రతిరూపంగా ఉంటుంది. సహజమైన తెల్లటి మెరుపు ఎప్పటికీ అలానే ఉంటుంది. జంటలు తమ జీవితంలో ఒకరికి ఒకరు మంచి సమయాల్లోనే కాకుండా కఠినమైన సమయాల్లో కూడా తమ మధ్య ఉన్న బంధాన్ని పదిలపర్చుకుంటారు. ప్లాటినం సహజసిద్ధమైన నాణ్యతను కలిగి ఉంటుంది. ఎందుకంటే, ఇది వజ్రాలు, ఇతర విలువైన రాళ్లతో ఉంటుంది. దాని సహజమైన తెలుపుతో ప్రకాశిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినమ్తో వేసిన ప్లాటినం లవ్ బ్యాండ్లు ప్రేమకు చిహ్నం. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవించుకోవడం, ఒకరి విజయాలలో సంతోషించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం చాలా ముఖ్యం.ఈ లవ్ బ్యాండ్లు సమకాలీన డిజైన్లో గ్రీకు మూలాంశాలను మిళితం చేశాయి. ఇందులో మీ ప్రేమ హృదయంలో ఉన్న సత్యాన్ని సూచించే స్టడ్ డెడ్ సెంటర్ తో సహా 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడింది. విలువైన ఆభరణాలలో అత్యున్నత ప్రమాణాలలో ఇది ఒకటి. ప్లాటినం నిజంగా అరుదైనది. ఈ ప్లాటినం లవ్ బ్యాండ్లు మీ ప్రేమను ఎంకరేజ్ చేయడంలో ముందుంటుంది. పీజీఐ ఇండియా ద్వారా ప్లాటినం డేస్ ఆఫ్ లవ్ భారతదేశంలోని ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉన్నాయి. అద్భుతంగా రూపొందించిన ప్లాటినం లవ్ బ్యాండ్ల క్యూరేటెడ్ ఎంపికను అందిస్తుంది.

# 30న జరిగే దళిత శంఖారావంను విజయవంతం చేయండి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలు, హత్యలు, దామణకాండలకు దళిత వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా ఈ నెల 30 వ తేది గురువారం ఉదయం 10 గంటలకు విజయవాడలో జరిగే దళిత శంఖారావానికి నియోజకవర్గంలోని ప్రతి యొక్క దళితుడు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్.సి సెల్ నాయకులు ఎం ఆదినారాయణ రావులు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, గతంలో ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికై అనేక పథకాలు ప్రవేశపెడితే, దళిత వ్యతిరేక వైసిపి ప్రభుత్వం రద్దు చేసి జగన్‌మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో దళితులు మా మేనమామలు అని చెప్పుకుని దళిత ఓట్లను గుంజుకుని నేడు దళితులపై దాడులు చేస్తున్నారని, డాక్టర్ సుధాకర్ నుండి కంచికచర్లలో శ్యామ్‌బాబు అనే యువకుడి వరకు ఎంతో మంది దళితులపై హత్యలు,హత్యాచారాలు శిరోమండనం కేసులు, సుబ్రహ్మణ్యం అనే డ్రైవర్‌ను చంపి ఇంటికి పంపిన ఘనత వైసిపి ప్రభుత్వానికే ఉందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పాలనలో దళితులను చిన్న చూపు చూసినదే కాక దళితులకు రావలసిన నిధులన్నీ పక్కదారి పట్టిస్తూ కేంద్రం విడుదల చేసిన నిధులు కూడా నవరత్నాలకు పంచుతూ దళితులను ప్రతినిత్యం వేదిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని తెలిపారు. నిన్న మొన్నటి వరకు హోం మంత్రి నియోజకవర్గంలోని ప్రసాద్ అనే దళిత యువకుడు హత్య వరకు ప్రభుత్వ హత్యలే అని దళిత వ్యతిరేక ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితులందరికి పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దిరిశం బాల కోటయ్య, మేడికొండ విజయ్, మేగావత్తు గోపి, గుంటూరు వినయ్, కొట్టి విజయ్, తండు గంగాధర్, విశ్వనాథుని మురళి, మండలి రాంమోహన్‌రావు, తుమాటి ప్రసాద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సమగ్ర నియామకాలను బలపరుస్తోన్న అమెజాన్

విజయవాడ, నవంబర్ 28, మేజర్ న్యూస్ : విభిన్నమైన, సమిష్టి వర్క్ ఫోర్స్‌ను రూపొందించేందుకు తన నిరంతర ప్రయత్నంలో అరోరాను ప్రారంభిస్తున్నట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. ఇది అభ్యాస వైకల్యాలు ఉన్న వ్యక్తులలో ప్రత్యేక ప్రతిభను పెంచేందుకు, వారికి అర్థవంతమైన, స్థిరమైన ఉపాధిని అందించేలా దీన్ని రూపొందించారు. ముంబయిలోని కంపెనీ డెలివరీ స్టేషన్‌లోని యువకుల బ్యాచ్‌లోని ప్రతిభను ఉపయోగించుకోవడంలో ఆటిస్టిక్, మేధో వైకల్యం సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి వృత్తిపరమైన శిక్షణనిచ్చే, ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలోని లాభాపేక్షలేని సంస్థ సోల్‌లోని ఏఆర్‌సితో కలిసి అమెజాన్ ఇండియా పనిచేసిన విజయవంతమైన ప్రారంభిక కార్యక్రమాన్ని ఈ ప్రకటన అనుసరించింది. అమెజాన్ ఇండియా ఈ ఏడాది ఈ తరహా వైకల్యం ఉన్న చాలా మందిని తన వర్క్ ఫోర్సులోకి చేర్చుకోవాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంది

## రెండో త్రైమాసికంలో క్లెయిమ్ సెటిల్‌మెంట్లలో అగ్రస్థానంలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్

విజయవాడ, నవంబర్ 28, మేజర్ న్యూస్ : ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో, ప్రైవేట్ రంగ జీవిత బీమా సంస్థలలో క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిలో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ అగ్రస్థానంలో ఉంది. 2024 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంపెనీ 97.9 శాతం అత్యుత్తమ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని కలిగి ఉంది. కస్టమర్లు, వారి కుటుంబాలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చడంలో దాని నిబద్ధతను ఇది వెల్లడి చేస్తుంది. గణాంకపరంగా, 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి 98.7 శాతం, నిజమైన డెత్ క్లెయిమ్‌ను సెటిల్ చేయడానికి సగటున 1.2 రోజులు పట్టింది. ఇది క్లెయిమెంట్లు క్లెయిమ్ మొత్తాన్ని తక్షణమే పొందారన్న భరోసా కలిగించింది. క్యూ2 ఆర్థిక సంవత్సరం 2024లో ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 98.14 శాతం కాగా, టాటా ఏఐజీ లైఫ్ ఇన్సూరెన్స్ 90.55 శాతం, హెచ్డీఎఫ్సీ లైఫ్ 96.62 శాతం,బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ 91.79 శాతం, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ 95.90 శాతం, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 95.67 శాతంగా ఉంది. ఈ సమాచారం ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో స్థిరత్వాన్ని చూపుతుంది.

## 33 కెవి లైన్ వైర్లు తెగి ఇళ్ల మీద పడడంతో కాలిపోయిన ఇంటి సామాన్లు

నందివాడ,మేజర్ న్యూస్: నందివాడ మండలం వెంకటరాఘవపురంలో ఆదివారం ఉదయం షుమారు ఐదు గంటల సమయంలో 33 కెవి లైన్ వైరు తెగి హౌస్ లైన్ మీద పడటం వల్ల లంకపల్లి బదిలేసు, ఈదా విజయ ఇంటి కరెంట్ మీటర్లు ధ్వంసం కాగా ఇంట్లోని ఏసీలు ఫ్రిజ్లు కాలిపోయాయి. ఇళ్లల్లో ఉన్న ఫ్రిజ్లు, ఎసిలే కాకుండా దగాని మార్కండే రావు ఇంట్లో ఫ్రిజ్లు ఫ్యాన్లు దగాని నాని ఇంట్లో టీవీ ఫ్రిజ్ కూడా హై పవర్ కరెంట్ వల్ల ఏసీలు ఫ్రిజ్లు టీవీలు కరెంట్ మీటర్లు కాలిపోవడం వల్ల నష్టం జరిగిందని మంగళవారం ఎలక్ట్రికల్ ఏఈకి అర్జీ ద్వారా విన్నవించుకున్నారు. ఈ నెల 26న ఆదివారం ఉదయం ఐదు గంటలకు జరిగింది. ఇది జరిగి మూడు మూడు రోజులు కావస్తున్న ఇప్పటివరకు ఏ అధికారి స్పందించలేదన్నారు.కరెంటు మీటర్లు మార్చడం గాని కరెంట్ మీటర్లు కావలసిన వారికి పరిష్కారం చూపడానికి గాని సంబంధిత విద్యుత్ అధికారులైనా లైన్మెన్ కానీ ఏఈ కానీ ఎవరూ వారి వద్దకు రాలేదన్నారు. విద్యుత్ ఉన్నత అధికారులు పూర్తిగా విచారించి మీరు చేసే విధి నిర్వహణ వల్ల,నిర్లక్ష్యం వల్ల ఎవరెవరికి ఏఏ వస్తువులకు నష్టం జరిగినదో విచారించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అర్జీ ద్వార విన్నవించుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నత అధికారులు స్పందించి సత్వర్వమే వెంకట రాఘ వపురం గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని వేడుకుంటున్నారు.లేని పక్షాన న్యాయపోరాటం చేయవలసి వస్తుందని అధికారులను అర్జీ ద్వార హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లంకపల్లి బదిలేసు, ఈద విజయ, దగాని నాని, దగాని మార్కండేయరావ్, ఏ.దావీదు, నాని తదితరులు పాల్గొన్నారు.

## సోనీ ఇండియా నుంచి ఇన్జోన్ హెచ్5 వైర్‌లెస్ గేమింగ్ హెడ్‌సెట్



విజయవాడ, నవంబర్ 28, మేజర్ న్యూస్ : సోనీ ఇండియా ఇన్జోన్ హెచ్5 వైర్‌లెస్ హెడ్‌సెట్‌ను విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. ఇది 28 గంటల నిరంతరాయ గేమ్‌ప్లేను అందిస్తుంది. పొడిగించిన పీసీ గేమ్‌ప్లే సెషన్లలో సౌకర్యాన్ని అందిస్తుంది. ప్రఖ్యాత ఈ స్పోర్ట్ టీమ్ ఫెనాటిక్‌తో సన్నిహిత సహకారంతో అభివృద్ధి చేయబడిన ఇన్జోన్ హెచ్5 విజయం కోసం రూపొందించబడింది. ఖచ్చితమైన ఇంజనీరింగ్ 360 స్పేషియల్ సౌండ్ ద్వారా శక్తివంతమైన, ఇన్జోన్ హెచ్5 వైర్‌లెస్ గేమింగ్ హెడ్‌సెట్ 3డి సౌండ్ పొజిషనింగ్‌తో పోటీ ప్రయోజనాన్ని అందిస్తుంది. గేమ్‌లో ఒక అడుగు ముందుకు వేయడానికి లీనమయ్యే ఆడియో రియలిజం, ఖచ్చితమైన ధ్వని అందిస్తుంది.



## జ్యోతిరావు పూలేకి ఘన నివాళి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ షాహిద్ బాబు, కృష్ణాజిల్లా బీ.సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం జ్యోతిబా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే పాటుపడ్డారని కొనియాడారు. బహుజనుల కోసం పాఠశాలలను స్థాపించి విద్యను అందించారని తెలియజేశారు. స్త్రీ సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జన్ను గోవిందు, నాగబోయిన రవి, నిక్కు రాధాకృష్ణ, చేబోయిన కోటేశ్వరరావు, ఎం.పవన్ తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా మచిలీపట్నం మాచవరం సెంటర్‌లోని పూలే విగ్రహానికి మచిలీపట్నం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు గోకుల శివ అధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, పెడన ఇంచార్జి కాగిత కృష్ణ ప్రసాద్ వర్ల కుమార్ రాజా, గోపు సత్యనారాయణ, యశ్వంత్ వర్మ, పట్టణ అధ్యక్షులు ఇలియాస్ పాషా, 8వ డివిజన్ ఇంచార్జి ముంతా సురేంద్ర కుమార్, అక్కుమాహంతి రాజా, లంకే శేషగిరిరావు, పిప్పల్ల కాంతారావు వెంకట మురళి దాస్, శివకోటి రాజేంద్ర ప్రసాద్, బాలాజీ సింగ్, సురేష్, సీతరామయ్య, నీరజ, మధు, ఏడుకొండలు, హనుమంతు, వాలిశెట్టి హైమావతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలపై వినతిపత్రం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మంగళవారం కృష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల పర్యవేక్షణ అధికారి, కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా రివ్యూ లో మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో ఓటర్ల జాబితా లో ఉన్నటువంటి అవకతవకలను వారికీ వివరిస్తూ వాటియొక్క పూర్తి వివరాలతో వారికీ కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఆధ్వర్యంలో పామర్రు నియోజకవర్గ వర్ల కుమార్ రాజా, పెడన నియోజవర్గం ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ తదితర ముఖ్య నాయకులతో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అక్టోబర్ లో విడుదల చేసిన డ్రాఫ్ట్ ఎలక్ట్రోల్ రోల్ ఉన్న ఓట్ల అవకతవకల గురించి వివరించి వినతిపత్రం అందచేశారన్నారు. మేము గమనించిన దాని ప్రకారం మచిలీపట్టణం పార్లమెంట్ పరిధిలో దాదాపు 45000 ఓటర్లు ను ఇంకా సవరించాల్సి ఉందని ఇవన్నీ కూడా చనిపోయిన వారి ఓట్లు, డబల్ ఎంట్రీ ఓట్లు, వలస వెళ్లిన ఓట్లు, ఒకే డోర్ నెంబర్ కలిగిన ఓట్లు ఉన్నాయి.ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రణాళిక బద్ధంగా, నిబద్ధతగా నిర్వహించడానికి కచ్చితమైన ఓటర్ల జాబితా చాల కీలక పాత్ర పోషిస్తుంది. చివరి ముసాయిదా ఓటర్ల జాబితా రూపకల్పనకు ఇంకా సమయం ఉన్నదున్న మేము లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకొని స్పష్టమైన, తప్పులులేని ఓటర్ల జాబితాను రూపొందిచాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా,లంకె నారాయణ ప్రసాద్, బత్తిన దాస్,పిప్పళ్ళ కాంతారావు,అక్కుమాహంతి రాజా, దిలీప్, దేవరపల్లి అనిత, లంకిశెట్టి నీరజ తదితర ముఖ్య నాయకులందరూ పాల్గొన్నారు.

# పూలే చేసిన త్యాగాలను మననం చేసుకుంటూ వారి బాటలో నడవాలి



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాలు, అణగారిన ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం పూలే చేసిన త్యాగాలను మననం చేసుకుంటూ వారి బాటలో నడవాలని అన్నారు. అస్పృశ్యత నిర్మూలనకు నిరంతరం శ్రమించిన మహా నేత అని అన్నారు. సామాజిక అసమానతలు లేని నూతన సమాజాన్ని స్థాపించేందుకు నిరంతరం కృషి చేశారన్నారు. నిరుపేద విద్యార్థులు ముఖ్యంగా బాలికా విద్య కోసం జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి ఎంతో కృషి చేశారన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పూలే జీవితాంతం పోరాడారని అన్నారు. సామాజిక తత్వవేత్త, సంఘ సేవకుడిగా జ్యోతిరావు పూలే చేసిన సేవలను ఈ సందర్భంగా అణగారిన వర్గాలకు సమానహక్కు ఉండాలంటూ జ్యోతిరావు పూలే పోరాడారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు బలహీన వర్గాల్లో మహిళలు చదువుకోవాలని ఆరాటపడిన వ్యక్తి పూలే అని కలెక్టర్ ఢిల్లీ రావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి యం.రుక్మాంగదయ్య ఉన్నారు.

# బహుజనులకు జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జ్యోతిబా పూలే



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని, విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి బహుజనులకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. మంగళవారం కృష్ణాజిల్లా కలెక్టర్ ఛాంబర్ ఎదుట సాంఘిక సంక్షేమ శాఖ, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే 133 వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి,వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని కొనియాడారు. బాలికలకు, స్త్రీలకు విద్యను అందించిన సంఘసంస్కర్త జ్యోతిరావ్ పూలే అని, మన దేశానికి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిని పూలే అందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి అంబేద్కర్, జ్యోతిబాపూలే వంటి మహనీయుల స్ఫూర్తితో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. పురుషులు మాత్రమే విద్య అభ్యసించడం కాదని, మహిళలు సైతం విద్యను అభ్యసించాలని పూలే భావించారన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ తన గురువుగా పూలేని భావించారంటే ఆయన ఎంతటి గొప్ప వ్యక్తో మనందరం గ్రహించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికార ఇంచార్జ్ అధికారి షేక్ షాహిద్ బాబు, బీసీ కార్పొరేషన్ ఏఈఓ కె. రాజేంద్ర బాబు, బీసీ వెల్ఫేర్ ఇంచార్జ్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. కొండలరావు, పలువురు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, బీసీ కార్పొరేషన్, బీసీ వెల్ఫేర్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# 18 సం దాటిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఫోటో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ-2024 రోల్ అబ్జర్వర్ బి.శ్రీధర్ అన్నారు. ఫోటో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ-2024 కార్యక్రమానికి సంబంధించి కృష్ణాజిల్లా రోల్ అబ్జర్వర్ బి. శ్రీధర్ మంగళవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏ ఈ ఆర్ ఓ లు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, కృష్ణాజిల్లాలో ఓటర్ల జాబితా సంక్షేప్తి సవరణ కార్యక్రమం పై సమీక్షించారు. తొలుత కృష్ణాజిల్లాలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణపై కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు, 25 మండలాలు, 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంటరీ నియోజకవర్గం ఉన్నాయన్నారు. జిల్లా జనాభా 20,39,773 కాగా ఓటర్ల జాబితాల సవరణ షెడ్యూల్ ప్రకారం గత నెల 27 నాటికి ముసాయిదా జాబితాలు ప్రకటించడం జరిగిందన్నారు, దీని ప్రకారం జిల్లాలో పురుష ఓటర్లు 7,12,199, మహిళా ఓటర్లు 7,61,513, థర్డ్ జెండర్ ఓటర్లు 90 కాగా మొత్తం 14, 82,803 ఓటర్లు ఉన్నారని తెలిపారు. జనాభా: ఓటర్ల నిష్పత్తి (ఈ పీ రేషియో) 727, జెండర్ రేషియో 1056, జిల్లాలో 1763 పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. వాటిలో అవసరమైన మౌలిక వసతులు కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం రోల్ అబ్జర్వర్ బి. శ్రీధర్ మాట్లాడుతూ ఎన్నికల సంవత్సరం కాబట్టి ఫోటో ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిజమైన ఓటర్లను నమోదు చేయాలని, ఓటర్ల జాబితాలు స్వచ్ఛీకరణ చేయడం, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడం ఎంతో ముఖ్యమన్నారు. వివిధ రాజకీయ పక్షాల నుంచి వచ్చిన ఫిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఈసీ నిబంధనలు పాటించి పరిష్కరించాలన్నారు. ఓటర్ల జాబితాలపై క్లెయిమ్లులు అభ్యంతరాల స్వీకరణకు డిసెంబర్ 9 వరకు గడువు ఉందని, డిసెంబర్ 26 లోగా వాటిని పరిష్కరించాలని, 2024 జనవరి 5 నాటికి తుది జాబితాలు ప్రకటించాలన్నారు. వీటిపై ఎన్నికలకు వెళ్ళవలసి ఉంటుందన్నారు. డిసెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించి క్లైములు అభ్యంతరాలు స్వీకరించాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితాలపై సూచనలు, అభ్యంతరాలు తెలియజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా (వైయస్సార్సీపి) మాట్లాడుతూ ఓటర్ల జాబితాలలో ఒకే డోర్ నెంబర్ తో చాలా ఓట్లు ఉండడం, జీరో డోర్ నెంబర్ తో ఉన్న ఓట్లు సరి చేయించాలన్నారు. మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ (టీడీపీ) మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మరణించినవారి ఓట్లు, వలస వెళ్లినవారి ఓట్లు, డబ్లింగ్ ఓట్లు తొలగించాలన్నారు. కొడాలి శర్మ (సిపిఎం) మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీవోలు- ఈఆర్వోలు ఎం వాణి (బందరు), పద్మావతి (గుడివాడ), రాజు (ఉయ్యూరు), ఈఆర్వోలు చంద్ర లీల, పార్వతి, షాహిద్ బాబు, రాజ్యలక్ష్మి, ఏ ఈ ఆర్ వో లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు షేక్ సిలార్ దాదా (వైయస్సార్సీపి) మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, దిలీప్ కుమార్ (టీడీపీ), కొడాలి శర్మ (సిపిఎం), కే చంద్రశేఖర్ (ఐ ఎన్ సి), ఎస్ బాలాజీ (బి.ఎస్.పి) తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జ్యోతిరావ్‌పులే వర్ధంతి





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమలో మహాత్మ జ్యోతిరావ్ పులే కు ఘన నివాళ్ళు అర్పించారు. మహాత్మ జ్యోతిరావ్ పులే వర్ధంతి సందర్భంగా బహుజన విముక్తి ప్రధాత మహాత్మ జ్యోతిరావ్ పులే 133 వ వర్ధంతిని పురస్కరించుకుని ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు కార్యాలయంలో పులే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. బడుగు బలహీన పీడిత వర్గాలను బహుజనులుగా సంఘటితం చేసిన సామాజిన న్యాయ దర్శనికుడు, సామాజిక విప్లవ మూర్తి, ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకుభీజం నాటిన సామాజికోద్యమ చైతన్య జ్వాల జ్యోతిరావ్ పులే అన్నారు. ఆయన చివరి రోజులలో చేతిలో చిల్లిగవ్వ కూడా లేకుండా జీవించిన పులే 1890 నవంబర్ 28 న శాశ్వతంగా విశ్రమించారని పూలే భారత సామాజిక విప్లవ పితామహుడిగా బహుజన విముక్తి ఉద్యమ వేగుచుక్కగా చరిత్రలో చిరస్మరణీయుడిగా నిలుస్తారన్నారు. టిడిపి పార్టీ కార్యాలయంలో పులే వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడి అండగా నిలిచిన పోరాట యోధుడు విద్య ద్వారానే సమాజ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావ్ పులే అన్నారు. సమాజంలోని వర్ణపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు, భారతదేశ ఆధునిక వైతాలికుడు జ్యోతిరావ్ పులే అని ఆయన బాట లో ప్రతి ఒక్కరు నడుచుకుని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పులేకి నివాళ్ళు అర్పించిన వారిలో వైసిపి, టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**నందివాడ,మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 133 వ వర్ధంతి సందర్భంగా గుడివాడ నియోజకవర్గం వైఎస్ ఆర్సిపి పార్టీ ఆఫీసులో ఘనంగా వర్ధంతి కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు వివిధ కులాల సంఘాల నాయకులుపాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైసీపీ నాయకులు వెంపాటి సైమన్ మాట్లాడుతూ భారతదేశంలో కుల వ్యవస్థ నిర్మూలనకై పోరాడిన వ్యక్తి మహిళల విద్యాభ్యాసం కోసం అణగారిన వర్గాలకు వర్గాల అభ్యున్నతకి విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు, సమాజ స్థాపన కోసం పోరాడిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు గొర్ల శీను ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రేమల్లె నీలాకాంత్,క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ ఏలేటి విలియం జోషి,మహిళ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అత్తటి సాల్మన్,ఆర్టీసీ యూనియన్ ప్రెసిడెంట్ ధారం ఏడుకొండలు, నైనవరపు శేషుబాబు పలువురు నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



# మహాత్మా పూలే ఆశయాలకు అనుగుణంగా జగనన్న పాలన



## కొండపల్లిలో ఘనంగా పూలే 133వ వర్ధంతి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో మహాత్మ జ్యోతిరావు పూలే 133వ వర్ధంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఇదే ప్రాంగణంలో ఉన్న మహాత్మాగాంధీజీ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ జ్ఞాన సముపార్జనతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యమని గుర్తించి అందరూ విద్యావంతులు కావాలని ప్రజలను చైతన్య పరచిన గొప్ప దార్శనికత కలిగిన నవయుగ వైతాళికుడు పూలే అని అన్నారు. మహిళల విద్యాభాసంతోనే సమాజ సమగ్ర అభివృద్ధి సాధ్యమని భావించి మహిళల విద్య కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కుల, లింగ వివక్షకు వ్యతిరేకంగా అంటరానితనం అస్పృశ్యత నివారణకు, అన్ని కులాలకు, మతాలకు సామాజిక న్యాయమే ఎజెండాగా స్వేచ్ఛ, సమానత్వం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎన్నో పోరాటాలు చేశారన్నారు. బాల్యవివాహాలతో పాటు ఎన్నో సాంఘిక దురాచారాలపై ఉద్యమించిన మహానుభావులు పూలే అని అన్నారు. స్త్రీ, పురుషులకు సమాన హక్కుల కోసం పోరాడిన యోధుడు పూలే అని అన్నారు. మన జాతి ఐకమత్యం, ఉన్నతి కోసం ఎందరో మహానుభావులు ఎవరి దారిలో వారు కృషి చేశారని అన్నారు. పుట్టుకతోనే ఎవరూ మహాత్ములుగా జన్మించరని, వారు చేసిన మంచి పనులే వారిని మహాత్ములుగా గుర్తింపునిస్తాయన్నారు. మనదేశంలో ఇద్దరే ఇద్దరు మహాత్ములుగా కీర్తించబడుతున్నారని ఒకరు మహాత్మాగాంధీ కాగా, ఇంకొకరు జ్యోతిరావు పూలే అని అన్నారు. మన ఉన్నతి కోసం కృషి చేసిన మహానుభావులను మనమంతా గుర్తించి, గౌరవించి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ప్రతిఒక్కరూ మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ, వారి ఆశయాలను సాధించాలన్నారు. జగనన్న సంక్షేమ పాలనలో అట్టడుగు వర్గాల వారు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 17వ డివిజన్ టీడీపీ కార్యాలయంలో..

### మహాత్మ జ్యోతిరావు పూలేకి ఘననివాళ్లు

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 10 గంటలకు 17వ డివిజన్ రాణిగారి తోట తెలుగుదేశం పార్టీ ఆఫీసులో 17వ డివిజన్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అవునాపు శ్రీను ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలేకి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి వర్ధంతి నివాళులర్పించారు. 17వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మొకర అదిబాబు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థలు నిర్మూలనతో పాటు మహిళా విద్యకు మార్గదర్శకాలు, మహిళా సాధికారతకి కృషి చేసారన్నారు. ప్రజలకు సమాన హక్కులను పొందటానికి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు వేల్పుల శారీ, మొకర సోమనాయుడు, మందులు వీరాస్వామి(భద్ర), కందుబోతు వెంకన్న, సలాదల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చదువులతోనే సమన్యాయమని నమ్మిన పూలే..



**నందిగామ, నవంబర్ 28, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు పూలే.. అట్టడుగు వర్గాల కోసం, మహిళా స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఎనలేని కృషి చేశారు.సాంఘిక అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించిన భారతదేశపు మొట్టమొదటి సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. చదువు అనే ఆయుధంతో సమాజంలో గుర్తింపు, గౌరవం సాధించడంలో జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే ఆదర్శంగా నిలవగా.. సీఎం జగన్ వారి ఆశయాలను ఆచరిస్తూ.. పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకి తంగిరాల సౌమ్య నివాళులు



**నందిగామ, నవంబర్ 28, మేజర్ న్యూస్:**సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది మహత్మా జ్యోతిబా పూలే అని సౌమ్య అన్నారు. పట్టణంలోని కాకాని నగర్‌లో మంగళవారం నాడు జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వారి సేవలను స్మరించుకుంటూ ఘనమైన నివాళులను అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పీఏసీఎస్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ : రెడ్డిగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సొసైటి అవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 260 మంది కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 18 మందిని గుర్తించి వారికి ఉచితంగా ఏలూరు ఆశ్రమ ఆసుపత్రిలో కంటి అపరేషన్ల నిర్వహించినట్లు కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ దేవీ శిరీష తెలిపారు. కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్న 218 మందికి ఉచితంగా కళ్ళజోళ్లను ఇవ్వనున్నట్లు బత్తుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ ఉయ్యూరు భరత్‌కుమార్‌రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ బలగాని తిరుపతిరావు, రెడ్డిగూడెం పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు రామినేని బుజ్జి, గోగులమూడి రవీంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్స్, మైలవరం ఏఎంసీ డైరెక్టర్ సత్యనారాయణ, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభువుని అభినందించిన డ్వామా అండ్ హౌసింగ్ పీడీ



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జాతీయ క్రీడాకారుడు ప్రభువుని కృష్ణాజిల్లా డ్వామా అండ్ హౌసింగ్ పిడి జి.వి.సూర్య నారాయణ అభినందించారు. సీనియర్స్ వి భాగంలో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన ప్రభువును జి.వి. సూర్య నారాయణ, జి.వి.నరసింహారావు అభినందించి క్రీడలలో మన జిల్లాకి, మన రాష్ట్రానికి, మంచి పేరు ప్రతిష్టలను తీసుకురావాలన్నారు.

## మూర్తయ్య మృతి పార్టీకి తీరని లోటు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : బచ్చు మూర్తయ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన బచ్చు మూర్తయ్య సోమవారం మృతి చెందగా విషయం తెలిసిన సింహాద్రి హుటాహుటిన గ్రామానికి వెళ్ళి మూర్తయ్య మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ వాకా రమేష్, కొత్తపేట పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు బదే వెంకటేశ్వరరావు, అచ్యుతరామయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

## చంద్ర కుటుంబానికి ఆర్థిక సాయం



అవనిగడ్డ మేజర్ న్యూస్ : చల్లపల్లికి చెందిన ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ కళ్ళేపల్లి చంద్ర కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. అవనిగడ్డ ప్రస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాస రావుకు సోమవారం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న చంద్ర విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న లెజెండ్ సోషల్ సర్వీసెస్ సమస్త అధినేత పూతబోయిన అయ్యప్ప 5 వేల రూపాయల నగదును వారి ప్రతినిధి అయిన కోడూరు మండల ప్రజాశక్తి రిపోర్టర్ జొన్నా రవిశంకర్ చేతుల మీదుగా అందచేశారు. అవనిగడ్డ ట్యాక్సీ స్టాండ్ అసోసియేషన్ అధ్యక్షులు కటికల కిషోర్ (అప్పారావు) 2 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పుట్టి శ్రీనివాసరావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్‌క్లబ్ సభ్యులు కోట యూరిగాగారిన్, సింహాద్రి జయరామ్, అలపర్తి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# సజ్జల రామకృష్ణ విజ్ఞతతో మాట్లాడాలి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విజ్ఞతతో మాట్లాడాలని జనసేన పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో ప్రతిపక్షాలపైన, పవన్ కళ్యాణ్‌పైనా చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రతిపక్షాల అభ్యర్థుల కోసం సెప్టిక్ ట్యాంక్ లలో చేపలు పట్టే ప్రయత్నం చేస్తూ రాజకీయ వ్యభిచారం చేస్తున్నారని, పవన్ కళ్యాణ్ పక్కరాష్ట్రంలో నివాసం ఉంటారని విజ్ఞత లేని మాటలు మాట్లాడటం బాధాకరం అన్నారు. వైసిపి పార్టీ కూడా గతంలో ప్రతిపక్షంలో ఉండని నేడు అధికారంలోనికి వచ్చిందని, అప్పుడు వైయస్ఆర్ పార్టీ కూడా అభ్యర్థులను సెప్టింక్ ట్యాంక్‌లో చేపల వేట ద్వారా ఎన్నుకున్నారని ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రతిపక్షాలు రాజకీయ వ్యభిచారాలు చేస్తున్నాయని అంటున్నారు కదా..... వైయస్ఆర్ పార్టీ కూడా ప్రతిపక్షంలో నుండి రాజకీయ వ్యభిచారం చేసి అధికారంలోని వచ్చారా అన్న విషయాన్ని సజ్జల ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రతిపక్షంలో ఉండగా జగన్‌మోహన్‌రెడ్డి పక్కరాష్ట్రంలో ఉండి అమరావతిలోనే ఉంటాను అమరావతే రాజధాని అని ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోనికి రాగానే మూడు రాజధానులు పాట పాడుతూ ప్రజలను అయోమయం చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ రాజకీయ పార్టీ ఏర్పాటు చేసి ప్రజల సమస్యల కోసం కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. అధికారంలోని వచ్చిన తరువాత ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ అన్నారు. ఆ క్యాలెండర్ ఎక్కడ ? వారం రోజులలోనే సిపిఎస్ రద్దు, మధ్యపానం రద్దు అన్నారు.... ఏమైనా చేశారా ? డి ఎస్ సి నోటిఫికేషన్, ఇసుక పాలసీ ఏమైంది ? నేడు ఇసుక సామాన్యులకు దొరకని పరిస్థితిలో ఉందని 45 సంవత్సరాలు నిండిన ఎస్.సి, ఎస్.టి, బిసి మహిళలకు పెంక్షన్ ఏదన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామం చూసినా రోడ్లు, మంచినీరు లేవని, పంచాయితీలకు నిధులు లేక ప్రజలకు మౌళిక సదుపాయాలు కూడా కరువైయాయన్నారు. పోలవరం ప్రాజెక్టు ఊసు గానీ, రాష్ట్రానికి రాజధాని ఊసుగానీ లేదని, ఆంధ్రప్రదేశ్ అప్పు 11 లక్షల కోట్లు చేసి పుట్టబోయే బిడ్డకు 3 లక్షల అప్పు బారం పెంచిన వైయస్ఆర్ పార్టీకి కోటిన్నర మంది ప్రజలు అండగా ఉన్నారని చెప్పుకోవడానికి సిగ్గుగా లేదా అన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయాలు ఉన్నత విలువలతో కూడినవిగా ఉండాలి కానీ హేళతో ఉండకూడదని పవన్ కళ్యాణ్ విషయంలో కానీ ప్రతిపక్షాల విషయంలో కానీ విజ్ఞతతో మాట్లాడాలని రాయపూడి సూచించారు.

# ఉమా అసత్య ఆరోపణలపై ఎమ్మెల్యే సీరియస్

పరువు నష్టం దావా

వేస్తానని హెచ్చరిక

గన్నే అన్నను పొరబాటున

'రౌడీషీటర్' అని

వ్యాఖ్యానించాను

వివరణ ఇచ్చిన ఎమ్మెల్యే

వసంత కృష్ణప్రసాద్




జి.కొండూరు మేజర్ న్యూస్ : నిత్యం తనపై, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తూ, అసభ్యకరమైన పదజాలంతో వ్యక్తిగత దూషణలకు దిగుతున్న మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుపై, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.దేవినేని ఉమాపై చట్టప్రకారం చర్యలకు ఉపక్రమిస్తానని, పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. జి.కొండూరు మండలంలోని చెవుటూరు గ్రామంలో రూ.42 లక్షలతో నూతనంగా నిర్మించిన ది చెవుటూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లిమిటెడ్ భవనాన్ని, గోదామును కేడీసీసీబీ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, కేడీసీసీబీ డైరెక్టర్ గుమ్మడపు రవీంద్రరాణా తో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎప్పుడో 1994లో రెండేళ్ల వయసున్న మా అక్క కుమార్తెను సాకేందుకు వచ్చిన ఐతవరంకు చెందిన బాపట్ల మేరీ...తాము అంతా విశాఖపట్నం వెళ్లిన సందర్భంలో ఏ కారణం చేతనో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, హైదరాబాద్ ఆసుపత్రిలో చేర్పామని, అప్పట్లో పోలీసు ఉన్నతాధికారులు నేరుగా విచారించారని, చివరి క్షణాల్లో కూడా ఆమె బ్రతికే ఉండి, తను దిగులుతో ఆత్మహత్యకు పాల్పడినట్లు నేరుగా ఆమె తల్లిదండ్రులతోనే చెప్పిందన్నారు. ఆ బంగారుతల్లి బాపట్ల మేరీ బ్రతికిఉంటే బాగానే ఉండేదన్నారు. ఈ విషయాన్ని కూడా అతని రాజకీయం కోసం దేవినేని ఉమా వాడుకుంటూ నేను ఆ అమ్మాయిని చంపేశానని అబద్ధాలు చెబుతున్నాడన్నారు. ఓ దళిత మహిళను నేను చంపేసి ఉంటే 'ఆ తర్వాత శాసనసభ్యునిగా, మంత్రిగా పని చేసిన దేవినేని ఉమా, గడచిన 30 ఏళ్లుగా నువ్వు ఏం పీకుతున్నావురా వెధవ?' అని దేవినేని ఉమాను ప్రశ్నించారు. ఓ దళితబిడ్డ చనిపోతే నీ రాజకీయానికి వాడుకుని ఆమెను బజారున పెడతావా? అని దేవినేని ఉమాను ప్రశ్నించారు. ఎక్కడో గంటా నవీన్ చనిపోతే కూడా తనకు ఆపాదిస్తూ దేవినేని ఉమా శునకానందం పొందుతున్నాడని అన్నారు. అలానే పొదిలి రవి చనిపోతే కూడా తన బామ్మర్దుల ద్వారా చంపించానని ఇది కూడా తనకే అపాదిస్తున్నాడని అన్నారు. ఇందుకోసం నేను థియేటర్ను నా బావమరిదికి రాసిచ్చినట్లు దేవినేని ఉమా మరో దుష్ప్రచారం చేస్తున్నాడని అన్నారు. వాస్తవానికి నేను 2011లో థియేటర్ ను అమ్మేసి రిజిస్ట్రేషన్ కూడా చేశానని, పొదిలి రవి అనే వ్యక్తి 2013లోనే చనిపోయాడని అన్నారు. దేవినేని ఉమా ఆరోపణలపై ఇంతకాలం ఎంతో ఓపిగ్గా ఉన్నట్లు స్పష్టం చేశారు. దేవినేని ఉమాకు గతంలో ఎంతో ప్రధాన అనుచరుడు గన్నే అన్నా ప్రసాద్ గురించి తాను ఇటీవల మీడియా సమావేశంలో పొరబాటునరౌడీషీటర్‌అనవ్యాఖ్యానించానన్నారు. తనకు ఆయన రౌడీషీటర్ కాదని తర్వాత తెలిసిందన్నారు. దీనిపై పొరబాటున జరిగిందని తను కూడా తప్పు ఒప్పుకున్నట్లు ప్రకటించారు. కానీ దేవినేని ఉమా అనే వెధవకు బుద్ధి, జ్ఞానం, రోషం, నెత్తురు, సిగ్గు లజ్జ, లేదు కాబట్టి అకారణంగా తనపై బురద జల్లుతున్నాడు కాబట్టి, ఎన్నిసార్లు వివరణ ఇచ్చిన అతను తన ప్రవర్తన మార్చుకోవట్లేదు కాబట్టి చట్ట ప్రకారం పరువు నష్టం దావా వేసి, నోటీసులు జారీ చేస్తామని స్పష్టం చేశారు.దేవినేని ఉమా తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని, లేదా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని అన్నారు. లేకుంటే న్యాయస్థానంలో ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఇక్కడ మంత్రిగా, ఎమ్మెల్యే పని చేసిన దేవినేని ఉమా దశాబ్ద కాలం నుంచి శిథిలావస్థకు చేరిన 20 సొసైటీ భవనాలను ఎందుకు కట్టించలేక పోయాడని ప్రశ్నించారు. తను ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు కేశినేని నాని, కనకమేడల రవీంద్రకుమార్, సుజనా చౌదరి వద్ద నుంచి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు.దేవినేని ఉమా మంత్రిగా ఉన్నప్పుడు వాళ్ళ పార్టీలకు చెందిన ఎంపీల నుంచి ఎన్ని కోట్లు నిధులు తెచ్చాడో బహిరంగంగా చెప్పాలన్నారు.మైలవరం నియోజకవర్గంలో 20 వేల మందికి పైగా పేదలకు తన హయాంలో ఇళ్ళు, ఇళ్లస్థలాలను ఇచ్చామని, దేవినేని ఉమా ఎంతమందికి ఇళ్లస్థలాలు ఇచ్చాడో చెప్పాలన్నారు.దేవినేని ఉమా అతని హయాంలో మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి ఏమి చేశాడో చెప్పకుండా ఎక్కడెక్కడో, ఎప్పుడో జరిగిపోయిన విషయాలను ప్రస్తావిస్తూ, బూటకపు ప్రచారంతో రాజకీయ ప్రాచుర్యం పొందటానికి యత్నిస్తున్నాడని అన్నారు. నా హయాంలో నాలుగున్నర ఏళ్లలో మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం అమ్మఒడి, ఆసరా, చేయూత, పింఛన్లు ఇలా నవరత్నాలు అమలు చేసి రూ.1000 కోట్లు చెల్లించామని, గత ఐదేళ్ల దేవినేని ఉమా మంత్రిగా ఉన్నప్పుడు మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ఎంత ఖర్చు చేశాడో బహిరంగంగా చెప్పాలని సవాల్ విసిరారు. చెవుటూరుకు రూ.30 లక్షల నిధులు. చెవుటూరు గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు రూ.30లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అందరూ సమిష్టిగా కృషి చేసి గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించాలన్నారు. ఇళ్లస్థలాల సమస్య కూడా అతిత్వరలోనే పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# దోషరహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు సమన్వయంతో పనిచేయాలి






**కీలకమైన బీఎల్‌వోలకు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశనం చేయాలి**

**అర్హులైన వారు ఓటు నమోదుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి**

**ఎస్ఎస్ఆర్-2024పై సమావేశంలో జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు బి.శ్రీధర్**

**ఎన్‌టీఆర్ జిల్లా, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) అనేది ఏటా జరిగే ప్రక్రియ అని.. అయితే ఎన్నికలకు ముందు జరుగుతున్నందున ఎస్ఎస్ఆర్-2024కు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడిందని.. ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు సమన్వయంతో పనిచేస్తూ దోషరహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషిచేయాలని జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు సభ్య కార్యదర్శి బి.శ్రీధర్ అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా పరిశీలకులు శ్రీధర్.. కలెక్టర్ ఎస్.డిల్లీరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితిసింగ్‌తో కలిసి ఎస్ఎస్ఆర్-2024పై ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై ఆయా నియోజకవర్గాల ఈఆర్‌వోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌కు అనుగుణంగా జిల్లాలో చేపట్టిన సవరణ ప్రక్రియ పురోగతిని కలెక్టర్ డిల్లీరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అక్టోబర్ 27న ముసాయిదా జాబితా ప్రచురణ జరిగిందని.. అనంతరం వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను డిసెంబర్ 26వ తేదీ నాటికి పూర్తిచేసి జనవరి 5న తుదిజాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. ప్రతి మంగళవారం నియోజకవర్గ స్థాయిలో, బుధవారం జిల్లాస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్ఆర్ సవరణ ప్రక్రియలోనూ ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియలోనూ రాజకీయ పార్టీల ప్రతినిధులు కీలక భాగస్వామ్యం అందించినట్లు వెల్లడించారు. సవరణ ప్రక్రియను ఎప్పటికప్పుడు సూపర్‌వైజరీ చెక్ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఓటర్ల జాబితా పరిశీలకులు శ్రీధర్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రూపొందిన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా విజయవంతమవుతుందని.. ఎస్ఎస్ఆర్-2024 ఓటర్ల జాబితోనే ఎన్నికలకు వెళ్తున్నందున ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సవరణ ప్రక్రియలో కీలకమైన బీఎల్‌వోలు క్రియాశీలంగా వ్యవహరించేలా నిత్యం మార్గదర్శనం చేయాలన్నారు. బీఎల్‌వోలు పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉండేలా చూడాలని.. వారివద్ద కొత్తగా ఓటరుగా నమోదుకు అవసరమైన ఫారం-6తో పాటు వివిధ రకాల ఫారాలను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకునేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని.. ముఖ్యంగా విద్యాసంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఓటు నమోదుకు అందుబాటులో ఉన్న ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానాలను వివరించాలన్నారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక ప్రచార శిబిరాల ద్వారా పూర్తిస్థాయి ఫలితాలు వచ్చేలా చూడాలని సూచించారు. 18-19 ఏళ్ల కేటగిరీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో సవరణ కార్యక్రమంపై ఈ పార్టీ ఆ పార్టీ అని కాకుండా అన్ని పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేస్తూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా సమావేశాలు నిర్వహించి, తమను భాగస్వాములను చేశారంటూ కలెక్టర్, అధికారులను ప్రశంసించినందుకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు శ్రీధర్ పేర్కొన్నారు. కొత్తగా ఓటర్ల నమోదుకు స్పెషల్ డ్రైవ్, అవగాహన కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో బీఎల్‌వోల అందుబాటు, తెలంగాణతో సరిహద్దున్న గ్రామాల్లో అప్రమత్తత తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడగా.. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో తమ దృష్టికి తెచ్చిన అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వారిచ్చిన విలువైన సూచనలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, నందిగామ ఆర్‌డీవో పి.సాయిబాబా, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ తదితరులతో పాటు వి.శ్రీనివాసరావు (వైఎస్ఆర్‌సీపీ), ఎన్.రఘురాం (తెదేపా), బి.కిరణ్ (ఐఎన్‌సీ), ఎ.శ్రీరామ్ (భాజపా), పుష్పరాజ్ (బీఎస్‌పీ), డీవీ కృష్ణ (సీపీఎం), కె.రమణరావు (సీపీఐ), కె.పరమేశ్వరరావు (ఆమ్ ఆద్మీ పార్టీ) తదితరులు హాజరయ్యారు.

## మాజీ సర్పంచి దేశం లక్ష్మమ్మకి ఘననివాళులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని సున్నంపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచి దేశం లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందారు. నేటి సోమవారం ఆమె సంస్మరణ కార్యక్రమం సందర్భంగా సున్నంపాడు గ్రామానికి విచ్చేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు దేశం లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రస్తుత సర్పంచ్, వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకరరెడ్డిని, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. దేశం లక్ష్మమ్మ పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులాకులు జంక్షన్, రైల్వే స్టేషన్ జంక్షన్ పరిశీలన

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఉదయం 36వ డివిజన్ ఏలూరులాకులు జంక్షన్, 35వ డివిజన్ గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్ దగరున్న రైల్వే స్టేషన్ జంక్షన్ ను పరిశీలించారు ఏలూరులో లాకులు కెనాల్ బండ్ దగ్గర పేరుకుపోయిన చెత్తను వర్కేర్లు క్లీన్ చెయ్యడం పరిశీలించారు. ఏలూరు లాకులు జంక్షన్లో ఫుట్ పాత్లు, రోడ్లు పాడైపోవడం గమనించి అధికారులకు వెంటనే ఫుట్పాత్లు, రోడ్లు రిపేర్లు చేయించి త్వరితి గతిన పనులు పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని హెచ్చరించారు. రైల్వే స్టేషన్ జంక్షన్ లో పాడైపోయిన ఫుట్పాత్ టైల్స్ ని గమనించి ఫుట్పాత్ టైల్స్ ని మార్చమన్నారు, జంక్షన్ డెవలప్మెంట్ కి ప్రణాళికను సిద్ధం చేయమని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశాలిచ్చారు అనంతరం హనుమాన్ పేట వద్ద వెహికల్ డిపోని క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెహికల్ డిపో లో ఉన్న ప్లాన్టార్ బాక్స్ లో గ్రీనరి పెంచమని ఎ.డి.హెచ్. కి ఆదేశాలు ఇచ్చారు.

## సమస్యలు పరిష్కరించలేకపోతే రాజినామా చేయండి

**జనసేన నాయకులు గుడివాక శేషుబాబు**



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని అనేక సమస్యల్ని పరిష్కరించడంలో విఫలమవుతున్న స్థానిక ఎంఎల్ఏ సింహాద్రి రమేష్ బాబు తక్షణమే రాజీనామా చేయాలని జనసేన నాయకులు గుడివాక శేషుబాబు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నాగాయలంక మండలం ఎదురుమొండి దీవుల్లోని జింకపాలెం గ్రామ మత్స్యకారుల సమస్యను పరిష్కరించడం చేతకాకపోతే ఎమ్మెల్యే సింహాద్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేసి తనకు సమస్యలు పరిష్కరించడం చేతకాదని ఒప్పుకోవాలని అన్నారు. జింకపాలెం గ్రామ మత్స్యకారులు గత రెండేళ్లుగా జీవనాధారం కోల్పోయి వలసలు వెళ్లాల్సిన స్థితిలో ఐదు రోజులుగా రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తూ ఉంటే ఇప్పటివరకు పాలకులు, అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. జింకపాలెం గ్రామ మత్స్యకారులు అందరూ కలిసి ఎమ్మెల్యే వద్దకు వెళితే మీ ఊరి కంటే పక్కన ఉన్న నాచుగంట గ్రామ ఓట్లు ఎక్కువ అని.తక్కువ ఓట్లు ఉన్నవారికి కోసం ఎక్కువ ఓట్లున్న ఊరు వదులుకోవాలా" అని ప్రశ్నిం చిన తీరు అత్యంత హేయంగా ఉందన్నారు. నిరుపేద మత్స్యకారులు సమస్య పరిష్కారం కోసం వస్తే ఎమ్మెల్యే ఓట్ల రాజకీయం గురించి మాట్లాడటం అత్యంత విచారకరం, సిగ్గుచేటు అన్నారు. జింకపాలెం మత్స్యకారులను మరింత ఇబ్బంది పెట్టేందుకు పోలీసు అధికారుల ప్రయత్నాలు మానుకోవాలని స్పష్టం చేశారు. మత్స శాఖ అధికారులు సమస్య పరిష్కరించకపోతే కోర్టుకు వెళ్లి పరిష్కారం సాధిస్తామని చెప్పారు. అటవీ శాఖ అధికారులు సైతం నాచుగుంట రోడ్డు తమ పరిధిలో ఉందని, రోడ్డు అభివృద్ధి పనులు చేయకూడదు అని అడ్డుపెడుతున్నారు తప్ప, ఫారెస్ట్ ఏరియా లో వన్యప్రాణులు చనిపోతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. పీతల వేట కోసం బట్టలను పెడుతుంటే అందులో ప్రతినిత్యం అడవి పిల్లులు పని చనిపోతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. త్వరలో వైసీపీ మినహా మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు జింకపాలెం చేరుకొని నాచుగుంట వారితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని శేషుబాబు తెలిపారు.

## జాతీయస్థాయిలో గన్నవరం విద్యార్థులకు బంగారు పతకాలు



**గన్నవరం, నవంబర్ 28, మేజర్ న్యూస్ :** సాంప్రదాయ విద్య శిలంభం (కర్ర సాము) జాతీయ స్థాయి పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు పాల్గొని జాతీయస్థాయిలో బంగారు పథకాలు సాధించినట్లు జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డి.ఝాన్సీరాణి తెలిపారు. 4వ జాతీయస్థాయి శిలంభం పోటీలు ఈనెల 24 తేదీ నుండి 26 వరకు విజయవాడ రాజీవ్ నగర్ లోని మాస్టర్ మైండ్ స్కూల్ ఆవరణలో జరిగినట్లు తెలిపారు. అండర్ 12 బాలుర సింగల్ స్టిక్ విభాగంలో మానికొండ సాయి ప్రశాంత్ తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పథకం, సింగల్ స్టిక్ ఫైట్ విభాగంలో మొదటి స్థానం లో నిలిచి బంగారు పతకం, అండర్ 14 బాలికల సింగల్ స్టిక్ ఫైట్ విభాగంలో మానికొండ సాయి సత్య చిన్మయి ద్వితీయ స్థానంలో నిలిచి రజిత పథకం, సింగల్ స్టిక్ ఫైట్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి బంగారపు పథకం సాధించినందుకు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడికె.గీత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దుబాయ్ కరీముల్లా జన్మదిన వేడుకలు



**నందిగామ, నవంబర్ 28, మేజర్ న్యూస్:**గత రెండు సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో ముస్లిం కుటుంబాలకు ఎన్నో సందర్భాలలో ఆర్థికంగా, ప్రత్యేకంగా, పరోక్షంగా, రంజాన్ తోఫా మసీదులకు నిధులు, ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత అందించిన ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీముల్లా యూత్ ఆధ్వర్యంలో ఆరో వార్డులో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు.

# మేజర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం



## హర్షం వ్యక్తం చేస్తున్న 6 వ వార్డు ప్రజలు

నందిగామ, నవంబర్ 28, మేజర్ న్యూస్ : పట్టణంలోని 6వ వార్డులో మేజర్ డ్రైనేజీ నిర్మాణ పనులను డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 ఆర్థిక సంఘం నిధులు రూ.60 లక్షల అంచనా వ్యయంతో మేజర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోనే ఎక్కడా లేనివిధంగా స్ట్రోమ్ వాటర్ డ్రైనేజ్ నిర్మాణం.. దాదాపు 5 వార్డుల మురుగునీరు ఈ డ్రైనేజ్ గుండా వెళ్లే విధంగా రూపకల్పన చేశారు. 100 సంవత్సరాల చరిత్ర గల డ్రైనేజ్ ప్రక్షాళనకు చేసాము.నందిగామ పురపాలక సంఘం పరిధిలో ఆరో వార్డు చందమామ పేట జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా చరిత్ర సృష్టించాం, నందిగామలో వర్షం పడితే చాలు దిగువ ప్రాంతమైన చందమామ పేట ముంపుకు గురి అవుతుంది. వర్షపు నీరు, మురుగునీరు రైతు పేట విజయ టాకీస్ మీదుగా చందమామ పేటలో అన్యాక్రాంతమైన కాలువ నుండి బయటికి వెళ్లాల్సి ఉంటుంది. ప్రవహించే పరిస్థితి లేక పూడిక తీసే అవకాశము లేక, కనీసం రెండు అడుగులు మూడు అడుగులకు కాలువ మొత్తం మూసుకుపోయి చిరుజల్లు పడిన వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరటం వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాల వచ్చాయి, ఎంతో మంది నాయకులు, పాలకులు మారారు.కాలువ నిర్మాణానం దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్న యాకుబ్ అలీని(కట్టప్ప), దుబాయ్ కరిముల్లా ని అభినందించారు. ఈ కాలువ నిర్మాణానికి రూపకల్పన చేసిన నందిగామ పురపాలక సంఘం కమిషనర్ డాక్టర్ జయరాం ఏఈ ఫణి శ్రీనివాసరావు, ప్రత్యేక దృష్టి సాధించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పందన మానసిక వికాస కేంద్రంలో ఆటల పోటీలు



## ఈ ఆటల పోటీలలో అందరూ విజేతలే..

గన్నవరం, నవంబర్ 28, మేజర్ న్యూస్ : గన్నవరం మండలం దావాజిగూడెం లో డిసెంబర్ 3 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం లో మంగళవారం ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ స్పందన లో డిసెంబర్ 3 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని ఆమె అన్నారు. ఈ ఆటల పోటీలలో గెలుపొంది,ఓటమి పొందిన విజేతలే అని ఆమె అన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందు ఉన్నారని, వారికి మనమంతా ప్రోత్సాహం అందించాలని, ఈ విజేతలకు స్పందన మానసిక వికాస కేంద్రం లో డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగుల కార్యక్రమం లో అతిథులచే బహుమతులు అందించడం జరుగుతుందని రజిత వెంకట్ అన్నారు. ఈ కార్యక్రమం నకు గొప్ప మనస్సున్న వారు విచ్చేసి స్పందన బాలలకు ఆశీస్సులు అందించాలని ఆమె అన్నారు.స్పందన లో దివ్యాంగులకు ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు అందించడం జరుగుతుందని, మా సంస్థలో 10, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఉన్నారని, కొంత విద్యార్థులకు ఆపరేషన్లు కూడా చేయించడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తామని దాతృత్వం కలిగిన వారు ముందుకు రావాలని సంకాబత్తుల రజిత వెంకట్ తెలిపారు.



## భోజనం ప్యాకెట్లు పంపిణీ

అవనిగడ్డ మేజర్ న్యూస్ : షిరిడి సాయి అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. సోమవారం 9 వ వార్డుకు చెందిన జగ్నేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వారి తల్లిదండ్రులు సాయి దంపతులు 50మంది వృద్ధులకు వికలాంగులకు, అనాధలకు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనాధల సమక్షం లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి వారి వద్ద నుండి ఆశీసులు తీసుకు న్న అనంతరం స్వీట్లుతో కూడిన భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. షిరిడి సాయి అన్నదాన నిర్వాహాకులు చిట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన భోజనం ప్యాకెట్ల పంపిణీ జరిగింది.

## టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాలని

# ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు



## మాజీ మంత్రి దేవినేని ఉమ

రెడ్డిగూడెం, మేజర్ న్యూస్ : రెడ్డిగూడెం మండలం తాడిగూడెం గ్రామంలో మండల టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జరిగిన బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏ కుటుంబానికి ఎంత లబ్ది కలుగుతుందో చంద్రబాబు హామీ పత్రాన్ని ముందే ఇవ్వడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల వారిని మోసం చేసిందని ఆయన విమర్శించారు. కోనసీమలో కొబ్బరి రైతు కూడా రోడ్డు ఎక్కే దుస్థితి వచ్చిందన్నారు.

### ఘనంగా విజయబాబు ఇరుముడి

రెడ్డిగూడెం మండల టీడీపీ రథ సారధి కలకొండ వీర వెంకట సత్యనారాయణ (విజయబాబు) అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమం కొత్తనాగులూరులోని రామాలయంలో అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మైలవరం నియోజవకర్గ టీడీపీ మాజీ కన్వీనర్ కోమటి సుధాకరరావు, మండల టీడీపీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, టీడీపీ నాయకులు జంపాల సీతారామయ్య, ఉయ్యూరు నరసింహారావు, ధనేకుల బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా విజయలక్ష్మీ జన్మదిన వేడుకలు

అవనిగడ్డ మేజర్ న్యూస్ : మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సతీమణి విజయలక్ష్మీ జన్మదిన వేడుకలను తెలుగు మహిళల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలి విజయలక్ష్మీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి ముందుగా మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు తినిపించి, అందరికి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బండె కనకదుర్గ, మోపిదేవి, చల్లపల్లి మండలాల ఎం.పి.పిలు రావి దుర్గారాణి, కోట విజయ రాధిక, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మోర్ల జయలక్ష్మీ, ఘంటశాల మాజీ జడ్.పి.టి.సి కోడాలి వరలక్ష్మీ, బొబ్బర్లంక సర్పంచ్ దొప్పలపూడి గంగాభవాని, యుగంధరి, బోలెం నాగమణిలతో పాటు పెద్ద ఎత్తున తెలుగు మహిళలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విజయలక్ష్మీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 1 వ వార్డులోని ఏనాదుల కాలనీ నిరుపేదలకు ఆ వార్డుకు చెందిన యలవర్తి ఆది పేదలకు బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.

## నూతన పెన్షన్ స్కీముని రద్దు చేసి పాత పెన్షన్ స్కీముని అమలు చేయాలి



మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు, దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు, వివిధ స్వతంత్ర ఫెడరేషన్లు నిర్వహిస్తున్న "మహా పడావ్" కార్యక్రమంలో భాగంగా, విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో నిర్వహించిన మహా ధర్నాలో, ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, మచిలీపట్నం డివిజన్ నాయకత్వం పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, జి.కిశోర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విడనాడాలని, నూతన పెన్షన్ స్కీముని రద్దు చేసి, పాత పెన్షన్ స్కీముని ఉద్యోగులు అందరకీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ జాయింట్ సెక్రటరీ, వి.వి.కె. సురేష్ మాట్లాడుతూ కార్మిక చట్టాలని, లేబర్ కోడ్లు గా మార్చటాన్ని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. యూనియన్ జాయింట్ సెక్రటరీ, చిలకలపూడి కళాధర్ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ ప్రీమియం పై జిఎస్‌టి తగ్గించాలని, ఎల్‌ఐసి లో పనిచేస్తున్న టెంపరరీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్.కె. రహీముద్దీన్, ఎన్. ఎమ్. కె. ప్రసాద్, ఎల్.రాజశేఖర్, వై.స్వామినాథ్, డి.వాసు, ఇ. వి.తులసీరావు, పి.కె.సాయి ప్రసాద్, గుర్రం శ్రీనివాస్, ఎం.పి.గోవర్ధన్, సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999